

# చరమాంకం

**-పి.సుభాషిణి**

ముప్ఫయి ఐదేళ్ల తరువాత నా ఫ్రెండ్ నుండి పిలుపొచ్చింది "శీనూ! ఒక్కసారి హైదరాబాద్ రారా"

అతడి గొంతులో కదలాడిన నిస్సహాయత నన్ను కదిలించింది.

"ఏమయ్యిందిరా?" అడిగాను.

"జీవన మలిసంధ్య వేళలో నాలుగు రోడ్ల కూడలి మధ్య నిలబడి ఎటు వెళ్లాలో తోచక దారి ఎన్నుకోవడంలో సహాయపడతావేమోనని పిలుస్తున్నాను."

ఈసారి నేను విస్మయానికి లోనయ్యాను.

'కృష్ణమూర్తి తెలివైనవాడు. జీవితంలో ఎత్తుపల్లాలు చూసినవాడు. అలాంటివాడు ఇంతగా సడలిపోయిన ఆత్మవిశ్వాసంతో నన్ను రమ్మనడమే మిటి?'

"రెండురోజుల్లో హైదరాబాద్ వస్తానులేరా" మరో రెండు మాటలు మాట్లాడాక ఫోన్ పెట్టేసాను.

రెండురోజుల తరువాత విజయవాడ నుండి ఉదయమే ట్రైన్‌లో బయ ల్దేరాను.

పగటిపూట ప్రయాణంలో పడుకోవడం ఉండదు కాబట్టి పక్కవాళ్లతో మాటలు కలపక తప్పలేదు. ఎదుటి సీటు వ్యక్తితో మాటలు కలిసాయి.


"ఏం చేస్తుంటారు?"

"బ్యాంక్ మేనేజర్‌గా పని చేసేవాడ్ని. పదేళ్లక్రితమే జాబ్‌కి రిజైన్ చేసి అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్నాను."



## ఆల్ ది బెస్ట్

కాజల్ అగర్వాల్ టైమ్ బ్రహ్మాండంగా వుందిప్పుడు. 'మగధీర' బంపర్ హిట్ తర్వాత 'ఆర్య-2' రాబోతోంది. దీని తర్వాత ప్రభాస్‌తో 'డార్లింగ్' వస్తుంది. ఎమ్మెస్ రాజు నిర్మించే 'చండి'లో కూడా అవకాశం దక్కినట్టు టాలీవుడ్ కథనం. 'అరుంధతి' తరహాలో హంగామాగా సాగిపోయే 'చండి'లో టైటిల్ రోల్ పోషించడం అంటే చెప్పేదేముంది? ఆమె కెరీర్ మరో కొత్త మలుపు తిరిగినట్టే! ఆల్ ది బెస్ట్ కాజల్!




"మంచి లాభాలొస్తున్నాయా?"

అతడు నాకేసి అదోలా చూసాడు.

"నేను లాభాపేక్షతో ఈ పని చేయడంలేదు. అనేకమంది ఇచ్చే దానధ ర్మాలతో వాళ్ల పోషణ చూసుకుంటూ చదువు చెప్పిస్తున్నాను. ఇక నా కుటుంబ పోషణ కోసం ఎంతో కొంత ఆస్తులున్నాయి అంతే"

అమాయకుడ్ని చూసినట్లుగా ఆయనను చూసాను.

'బంగారంలాంటి బ్యాంక్ ఉద్యోగం వదిలేసి అనాథ శరణాలయం నిర్వ హిస్తున్నాడా? ఇతడికి పిచ్చిలేదుకదా?' మనసులో అనుకుంటూ అతడి ముఖంలోకి చూసాను.

ఆ ముఖంలో ఏదో తెలియని ప్రశాంతత కదలాడుతోంది. అంతులే నంత సంతృప్తితో కూడిన ఆనందం ఆ కళ్లల్లో ఉంది. నాలో ఏదో తెలియని సందిగ్ధం!

"మీరిలా పనీపాటా లేకుండా అనాథ బాలలంటూ తిరుగుతుంటే మీ కుటుంబ సభ్యులు బాధపడడంలేదా?"

అంతగా పరిచయం లేని వ్యక్తితో అంత కఠినంగా మాట్లాడనక్కర్లేదు. కానీ నా మనసులో ఏదో తెలియని నిరసన భావం అతడిమీద కలిగిన ట్టుంది.

నా మాటలకు అతడు నొచ్చుకోలేదు. కనీసం మనసులో ఎలాటి మార్పు కనిపించలేదు.

"బాధ్యతలు తీర్చుకోకుండా బలాదూర్‌గా తిరిగితే బాధపడతారు. బాధ్యతలు తీర్చుకుని ఆ తరువాత నా ఆత్మసంతృప్తి కోసం బ్రతుకుతా నంటే వాళ్లెందుకు కాదంటారు? ఒకవేళ వాళ్లు కాదన్నా నాకూ ఓ జీవితం ఉండదా? జీవితంలో కొంతకాలమైనా నా కోసం నేను బ్రతకనక్కర్లేదా?"

అతడి మాటల్లో స్పష్టత ఉంది. కానీ ఆ మాటలే నాకు నచ్చలేదు. ఏదే మైనా కుటుంబాన్ని పట్టించుకోకుండా సంపాదించుకునే అవకాశాల్ని వద లుకుని...ఊహూ... ఇతడు చేస్తున్నది కరెక్ట్ కాదేమో!

అందుకే అతడి ముఖం చూడాలంటే మనసులో ఏదో తెలియని ఇబ్బంది కదలాడింది. మెల్లగా తల తిప్పుకున్నాను.

అతడు నాతో మాటలు కలిపే ప్రయత్నం చేసి నా నుండి రెస్పాన్స్ రాక పోడంతో మౌనంగా ఉండిపోయాడు.

ట్రైన్ సికింద్రాబాద్ స్టేషన్ని సమీపించడానికి పదినిముషాలు ముందు "సార్! ఇది నా విజిటింగ్ కార్డ్. నేను నిర్వహించే అనాథ శరణాలయం సిటీకి కాస్త దూరంగా ఉంది. ఒకవేళ మీకు వీలైతే మా ఆశ్రమానికి రండి" కార్డ్ ఒకటి అందిస్తూ నాతో అన్నాడు.

ఆ కార్డును ఆ క్షణమే పడేయాలనిపించింది. కానీ అతడు నొచ్చుకుం టాడని ఆ పని చేయలేదు.

రైలు స్టేషన్‌లో ఆగింది. నేను లగేజ్ తీసుకుని ప్లాట్‌ఫారం మీద దిగి అటూ ఇటూ చూస్తుంటే ఎక్కడినుండో నన్ను చూసిన కృష్ణమూర్తి పరుగు లాంటి నడకతో నా దగ్గరగా వచ్చాడు. నన్ను గట్టిగా కౌగలించుకుని "పిల వగానే వచ్చినందుకు థాంక్స్‌రా" అన్నాడు.

"పద వెళ్దాం" అంటూ నేను ఒక అడుగు ముందుకేస్తుంటే వెనుక నుండి వినిపించింది.

"సార్! మర్చిపోకండి. వీలైతే మా ఆశ్రమానికి రండి"

నేను తల తిప్పి చూసాను. అతడే! తలాడించి ముందుకు నడిచాను.

పదడుగులు వేసాక కృష్ణమూర్తి అడిగాడు "ఎవర్రా అతడు?"

దీర్ఘంగా విశ్వసించాక పలికాను "వేస్ట్ క్యాండెట్"

***

"శీనూ! ఏ మనిషికైనా జీవితలక్ష్యం ఏముంటుంది?"

నేను అరనిముషం ఆలోచించి చెప్పాను.

"ఒక్కో సమయంలో ఒక్కో లక్ష్యం వుంటుంది. చదువుకునే వయసులో బాగా చదువుకుని ఉద్యోగం సంపాదించడం, ఆదయ్యాక పిల్లల్ని బాగా చదివించి ప్రయోజకుల్ని చేయడం... ఇలా వయసుకి తగినట్లు లక్ష్యము మారిపోతుంది."

అపార్ట్‌మెంట్ టెర్రస్ మీద కూర్చుని ఉన్నాం ఇద్దరం. సాయంత్రానికి అలసిన నగర జీవిలా సూరీడు నీరసంగా కిందకి జారిపోవడం కనిపిస్తోంది.

అస్తమయానికి దగ్గరవుతున్న జీవితాలు మావి. ఈ సమయంలో జీవిత లక్ష్యాల గురించి మాట్లాడుకోవడం ఎంతవరకూ కరెక్ట్? ఆ సందిగ్ధంలోనే వున్నప్పుడు కృష్ణమూర్తి సర్వం ఆర్తిగా పలికింది.

"అంటే మనిషి జీవిత గమ్యం పిల్లల్ని ప్రయోజకుల్ని చేయడం. అంతే కదూ" నేను కొద్దిగా కన్ఫ్యూజ్ అయి, ఆ స్థితిలోనే పలికాను.

"మనం ప్రయోజకులమైనట్టే మన పిల్లల్ని ఒక స్థాయికి తీసుకువస్తే మనకెంతో ప్రశాంతత కలుగుతుంది. ఆ ప్రశాంతతలో శేషజీవితం ఆనందంగా గడిపేయవచ్చు."

కృష్ణమూర్తి అదోలా నవ్వాడు.

"మన పిల్లలు ఒక స్థాయికి చేరుకోవచ్చు. కానీ మనల్ని ప్రశాంతంగా ఉంచుతారన్న నమ్మకమేమిటి?"

"ఎందుకుంచరూ?"

"ఎక్కడ ఉంచుతున్నారు? ఆస్తులు పంచాలని, ఫారిన్ వెళ్లాలని, వాళ్ల పెళ్లాలు చెప్పినట్లు వినాలని, ప్రేమ పేరుతో ఇష్టపడిన వారినే పెళ్లాడాలని... వార్ధక్యం తాలూకు వ్యథలు కథలుగా వినడంలేదా?"

నేను కొద్ది క్షణాలు మాట్లాడలేకపోయాను. కృష్ణమూర్తి చెబుతున్నది వాస్తవ పరిస్థితి. నేడు ఎంతమంది పిల్లలు వాళ్ల తల్లిదండ్రులను వార్ధక్యంలో ప్రశాంతంగా ఉండేలా చేయగలుగుతున్నారు? అసలెంతశాతం పిల్లలు వయసుడిగిన పెద్దలను అంటిపెట్టుకుని ఉంటున్నారు? నిజమే.. పిల్లల్ని ప్రయోజకులుగా మార్చిన తల్లిదండ్రులు ఎంతమంది ఆ తరువాత జీవితం ప్రశాంతంగా గడపగలుగుతున్నారు?"

ఈ విషయంలో నేనూ అసంతృప్తుడునే. లేటు వయసులో పుట్టిన ఒక్కగానొక్క కూతురు ఎవడినో ప్రేమించింది. అప్పటికే అతడికి పెళ్లయిందని తెలిసి వారించినా వినక అతడితోనే ఉండిపోతానంది. తన చుట్టూ కన్న ఎన్నో కలలు కల్లలయ్యాయి. ఆమె వెళ్లిపోయింది. సమాజంలో పోయిన పరువుతో ఊహించని పరిణామాలతో నేనూ నా భార్య మానసిక అశాంతితోనే బ్రతుకుతున్నాము.

నా సంగతి సరే, మరి వాడి బాధకు కారణమేమిటి? అందుకే అడిగాను "ఈ చర్చ ఇప్పుడెందుకురా?"

కృష్ణమూర్తి కదిలిపోయాడు. ఎప్పటినుండో దాచుకున్న దుఃఖం ఎవరి ముందు బయటపెట్టుకోవాలో తెలియక ఇప్పుడు ప్రాణ స్నేహితుడి ముందు బయటపడ్డాడు. అతడి కళ్లల్లో నుండి ధారగా కారుతున్న నీళ్లే అతని మనోవ్యథకు నిదర్శనం.

"ఉదయ్, రమణలు ఆస్తిలో వాటాలకోసం కోర్టుకెక్కారురా?"

కొద్ది క్షణాలు మాటలు రానట్టు అతడినే చూస్తూ ఉండిపోయాను. నమ్మశక్యంకాని విషయం విన్నానా? ఊహూ... ఇది అంత ఆశ్చర్యపడాల్సిన విషయం కాదేమో! ఎందుకంటే ఎంతో కొంత సంపాదించిన తండ్రి దగ్గర వాటాల విషయంలో తేడాలొస్తే కొడుకులెలా ఒప్పుకుంటారు? లోకం తీరే ఇలా వుంది.

తను అడగక తప్పదు కాబట్టే అడిగాడు "అయినా వాళ్లకు మంచి ఉద్యోగాలే ఉన్నాయి కదా"

"కావచ్చు. కానీ బెంగుళూరులో, బొంబాయిలో సొంత ఇళ్లు లేవుగా. ఆస్తి తీసుకువెళ్లి అక్కడ సొంత ఇళ్లు ఏర్పాటు చేసుకుంటారు"

"సరే... ఎప్పటికైనా వాళ్లకు చెందాల్సిన ఆస్తేకదా. ఇప్పుడే రాసిస్తే సరిపోతుందిగా."

"నిజమే. వాళ్లకు చెందాల్సిన ఆస్తే. కానీ అది తమ హక్కుగా భావిస్తున్నారే తప్ప నన్ను ఓ బాధ్యతగా భావించడంలేదు. నిరంతరం ఎవరికోసమైతే పరితపించానో, ఎవరి శ్రేయస్సు కోసమైతే అహర్నిశలు శ్రమించానో వాళ్లే మన ఉనికికే అర్థం లేకుండా చేస్తే అంతులేని ఆవేదన కలుగుతోందిరా? జీవితంలో ఎక్కడో ఏదో తప్పు చేసాననిపిస్తోంది. జీవితం చివరిదశలో నాలుగురోడ్ల కూడలిలో నిలబడి నన్ను నేను ప్రశ్నించుకుంటే నేను చేసిన తప్పేంటో నాకర్థం కావడంలేదు. నువ్వయినా చెప్పరా? నేను చేసిన తప్పేంటి?"



## రికార్డయిన కుక్కభాష

ఇటీవల జపనీస్ టోయ్ కంపెనీ ఒకటి 'బైలింగువల్ గెడ్జెట్'ని తయారు చేసింది. దీని సెన్సర్‌ని ఒక కుక్క కాలర్‌కి తగిలిస్తే దాని (మొరుగుడు) భాషని అనువదించి అది ఏమనకుంటుందో సౌండ్ బ్యాగ్రౌండ్‌తో డిస్ప్లేలో చదివి అర్థ చేసుకోవచ్చునట.

## దొంగలకి స్వాగతం!

జర్మనీలో ఒక కన్‌స్ట్రక్షన్ వర్కర్ ఇంట్లో తరచుగా దొంగలు పడుతుంటే అతను విసిగిపోయి ఇంటికి తాళం వేయటం మానేసి ఇంటిముందు 'ఫ్రిజ్‌లో బీరు వుంది. దయ వుంచి మిగతా వాటిని పాడు చేయకండి' అని బోర్డు పెట్టి పనిలోకి పోయాడట. ఒక వారం రోజుల్లో ఎవరో వచ్చి రెండు మూడు బీరు బాటిల్సు తాగిపోవడం తప్ప తక్కిన వాటిని ముట్టుకోలేదుట!

## ఫైనాన్సియల్ ఇయర్

బ్రిటిషువారి పరిపాలనలో ఏప్రియల్ 1 నుంచి మార్చి 31 వరకు ఫైనాన్సియల్ ఇయర్ (ఆర్థిక సంవత్సరం) ఏర్పడింది. మనదేశ ఆర్థిక వ్యవస్థ వ్యవసాయాధారమైనది కావటంవల్ల ప్రతియేటా కొత్త పంటలు ఫిబ్రవరి, మార్చి నెలల్లో రైతులు చేతికి వస్తాయి. దరిమలా వ్యక్తులకీ, తత్ఫలితంగా ప్రభుత్వానికీ ఆదాయం వస్తుంది కనుక ఆ చిట్టా ఆవర్జాలని ఏప్రియల్ ఆరంభం నుంచి మొదలుపెట్టటం ఒక రివాజయింది. అదే పద్ధతి ఈనాటికీ కొనసాగుతోంది.

-తటవర్తి

ఆ ప్రశ్నకు నా దగ్గర సమాధానంలేదు. ఎందుకంటే నేనూ సంపాదించడం గురించే తప్ప పిల్లల మానసిక ధోరణుల గురించి పరిశీలించిన వాడిని కాను. అందుకే జవాబు చెప్పలేదు. కానీ టాపిక్‌ని డైవర్ట్ చేసాను.


"తప్పొప్పుల గురించి పక్కన పెట్టు. అసలిప్పుడేం చేయాలనుకుంటున్నావు?"

"వాళ్ల వాటాలు వారికి ఇచ్చేద్దామనుకుంటున్నాను. నా వాటా ఏ అనాధాశ్రమానికో రాసిచ్చేసి నా శేషజీవితం అక్కడే గడపాలనుకుంటున్నాను"

వాడు ఆవేశంలో అలా అంటున్నాడనిపించింది. కాసేపు మాట్లాడాక తను గట్టి నిర్ణయమే తీసుకున్నాడని, కేవలం నా సలహా కోసమే పిలిపించాడని అర్థమయ్యాక ఆశ్చర్యపోయాను. ప్రశాంతంగా ఆలోచిస్తే అతడి నిర్ణయమూ సరైనదే అనిపించింది.

"ఏ ఆశ్రమాన్నయినా వెతికి పట్టుకున్నావా?"

"లేదు. నువ్వొచ్చాక అన్వేషణ మొదలుపెడదామనుకుంటున్నాను."



## స్వైన్‌ఫ్లూ పెళ్ళి

ఇల్లినోయిస్‌లో ఇలానా జాక్సన్, జెరియా ఫెయిర్‌స్టన్‌లకి పెళ్ళి నిశ్చయమైంది. పెళ్ళి సమయానికి 48 గంటల ముందు వాళ్ళిద్దర్కీ స్వైన్ ఫ్లూ సోకింది. ఆ శుభ సమయాన్ని పోగొట్టుకోకూడదని ఇద్దరూ మాస్కులు ధరించి మరీ పెళ్ళి చేసుకున్నారుట!

## ఫ్రెంచి ప్రెసిడెంటు పూల ఖర్చు

సార్కో ఫ్రెంచి ప్రెసిడెంటు అయినాక ప్రఖ్యాత మోడల్ బ్రూనీని తన మూడవ భార్యగా చేసుకున్న సంగతి తెల్సిందే! ప్రెసిడెంటుగా తన ఫస్ట్ ఇయర్ పూర్తి చేసుకున్న సందర్భాన గవర్నమెంటు ఆడిట్ లెక్కల ప్రకారం సార్కో, బ్రూనీలు గత యేడాదిలో ప్రతిరోజు ఒకరికొకరు పూల కానుకల కోసం చేసిన ఖర్చు 2.41 లక్షల పౌండ్లట (రూ. 2 కోట్లు). ఆమధ్య ఈ జంట తమ కరెంటు, గ్యాసు బిల్లులు లేటుగా కట్టటంతో ఫైన్‌గా 3000 పౌండ్లు కట్టాల్సి వచ్చిందట. ఈ ఖర్చులన్నీ ప్రభుత్వ ఖజానానుంచే వెచ్చించటం కొసమెరుపు! ఏమిటీ పని అని ఒక విలేకరి అడిగితే తమ ప్రభుత్వం పారదర్శకంగా ఉంటుంది..ఏదీ దాచదు అని ప్రతినిధి దబాయించాడట!

-తటవర్తి

"అనాధాశ్రమం..." అలా అనుకుంటూ ఉండగా నాకు గుర్తుకొచ్చిన పేరు 'వేస్ట్ క్యాండెట్'

నేను లేచి మెట్లవైపు అడుగులేస్తుంటే వెనుక నుండి వినిపించింది "ఎక్కడికిరా?"

"రేపు మనం వెళ్లాల్సిన చోటు తాలూకు అడ్రస్‌కు" అంటూనే మెట్లు దిగాను.

★★★

ఒక ప్రశాంత వాతావరణం!

అతడు నన్ను గుర్తుపట్టి ఎదురొచ్చాడు.

"వెల్‌కమ్ సార్. మీరొస్తారనే అనుకోలేదు"

"అనుకోనివి జీవితంలో ఎన్నో జరుగుతుంటాయి. ఇదీ అలాగే" అని నవ్వాక కృష్ణమూర్తిని పరిచయం చేసాను.

కొద్దిసేపు మాటల తరువాత కృష్ణమూర్తి చెప్పాడు.

"నాకీ వాతావరణం నచ్చింది. జీవితంలో ఆలస్యంగానైనా ఎంతోమంది అనాధ బాలలకు సేవ చేసానన్న తృప్తి అందుకోవాలనుకుంటున్నాను. నా వాటా ఆశ్రమానికి రాసిచ్చేస్తాను. నేనిక్కడ వుండవచ్చా?"

అతడు నాకేసి చూసాక కృష్ణమూర్తి వైపు దృష్టి నిలిపి పలికాడు.

"మీరిలా పనీపాటా లేకుండా అనాధ బాలలంటూ తిరుగుతుంటే మీ కుటుంబ సభ్యులు బాధపడరా?"

నాకర్థమయింది అతడు ఎందుకలా అన్నాడో? అందులో దెప్పిపొడుపు లేదు. కేవలం ఒక నిజం నాముందు ఆవిష్కరింపచేయాలనే ప్రయత్నం మాత్రమే వుంది. కృష్ణమూర్తి అదోలా నవ్వాడు.

"కుటుంబ సభ్యులే జీవితం అనుకునే స్థితి ఒకటైతే వాళ్లవలన మానసిక ప్రశాంతత కోల్పోయి నా ఉనికికి అర్థమేమిటి అని ప్రశ్నించుకునే పరిస్థితి మరొకటి. ఈ స్థితి, పరిస్థితులు నేటి సీనియర్ సిటిజన్స్ ఎంతోమందికి ఎదురవుతున్నవే. తమ ఉనికికి అర్థం వెతుక్కునే ప్రయత్నం చేయలేక కొందరు పరిస్థితులతో సర్దుకుపోయి కృంగి కృశించిపోతుంటే నాలా కొందరు ఈ కొద్దిపాటి జీవితమైనా మరోరకమైన సంతృప్తిని మూటగట్టుకోవాలనుకుంటున్నారు. కాబట్టి నేనిలా వచ్చేసి నా సంతృప్తి కోసం బ్రతుకుంటే బాధపడే కుటుంబ సభ్యులు ఎవరూలేరు."

అతడు అన్నాడు "నిజానికి ఏ పిల్లలూ తల్లిదండ్రుల జీవితమంతా తమ చుట్టూనే అల్లుకోవాలని ఆశించరు. కానీ మనమే అతిగా స్పందిస్తూ అలా జీవితాన్ని మలచుకుంటాము. మన అవసరం తీరాక వాళ్లు వారు స్పందించాల్సిన తీరులోనే స్పందిస్తారు. వాళ్లు కృతఘ్నులుగా మారారని మనం వాళ్లనే నిందిస్తాం. వాళ్లు అంత కృతజ్ఞులుగా పడి ఉండాలనేలా మన జీవితం వాళ్ల కోసం అంకితం చేయడం అవసరమా? మొదటి నుండీ మన కంటూ కొంత జీవితం అట్టిపెట్టుకుంటే వాళ్ల నుండి అంతగా ఆశించే పరిస్థితి ఉండదుకదా! ఇదీ నా ఫిలాసఫీ. అర్థం చేసుకోగలితే నా దగ్గరకు రండి. లేదంటే మీ ఇష్టం"

'నిన్న నేను వేస్ట్ క్యాండెట్ అనుకున్న వ్యక్తి జీవితం పట్ల ఏర్పరచుకున్న దృక్పథం చూసి నాలో ఏదో అపరాధ భావం కదలాడింది. నిజమే. నేనూ తప్పు చేసానేమో. అంతే.. మనసులోని పొంగి పొరలిన ఉద్వేగం అతడిని గట్టిగా కౌగలించుకునేలా చేసింది. అదే క్షణం కృష్ణమూర్తి కూడా పలికాడు.

"మీ ఫిలాసఫీ అర్థం కావాలంటే జీవితంలో ఎదురుదెబ్బలు తగలాలి. ఆ ఎదురుదెబ్బలు తగిలినవాడిగా చెబుతున్నాను... యూ ఆర్ గ్రేట్!

★